వైఎస్ఆర్
కడప-అన్నమయ్య వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
గురువారం 08 జనవరి 2026

పన్నులు సకాలంలో చెల్లించాలి

పీలేరు, జనవరి 7 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న డిపిఓ రాధమ్మ

ఇంటి, నీటి పన్నులు సకాలంలో వసూలు చేయాలని డీపీవో రాధమ్మ అన్నారు. బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో పీలేరు, సదుం, సోమల మండలాలకు సంబంధించి గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం. నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీటి పన్ను. ఇంటి పన్ను తోపాటు షాపు లైసెన్సులు ఈ నెలాఖరికి 70 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యదర్శులు ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరణ కార్యక్రమంలో విధిగా పాల్గొనాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర. స్వచ్ఛ గ్రామ పంచాయతీగా తీర్చి దిద్దడంలో భాగస్వామ్యులు కావాలన్నారు. గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. స్వామిత్వాకు సంబంధించి ఈ నెలాఖరుకల్లా అన్ని గ్రామ పంచాయతీలో గ్రౌండ్ టూ తింగ్ కంప్లీట్ చేయాలన్నారు. ప్రతి ఇంటి యజమానికి ఆ ఇంటి ఆస్తిహక్కు పత్రం ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో బ్రహ్మానందరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోలు యుగంధర్, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు భద్రం

కడప క్రైం, జనవరి 7, ప్రభాతవార్త:

హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు సురక్షితమని, ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని జమ్మలమడుగు అర్బన్ సీఐ నరేష్‌బాబు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా జిల్లాలో బుధవారం జమ్మలమడుగు పోలీసు అధికారులు, సిబ్బంది రోడ్డు భద్రతా నిబంధనల ప్రాధాన్యత వివరిస్తూ కోటిరెడ్డి సర్కిల్ నుంచి సంధ్యా సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతుండడం మనం చూస్తున్నామన్నారు. ఈవిచార ఘటనల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుంచి రక్షణ పొందవచ్చని సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుంచి తమను తాము కాపాడుకోవాలని తెలిపారు. దీంతో పాటు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, హెల్మెట్ ధరించడం ద్వారా మీ భద్రత మరియు మీ కుటుంబం యొక్క ఆనందం గురించి ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గండికోట ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

కడప, జనవరి 7 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి పాటుపడాలని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారసులుగా ఉన్న అధికారులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా తుడిచి పెట్టే లక్ష్యంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలన్నారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలన్నారు. అందుకు అనుగుణంగా అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. పారదర్శకత, అవినీతి రహిత పాలనే లక్ష్యంగా నడుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై ప్రక్షాళన చేస్తున్నారన్నారు. ప్రజలకు ఒక జవాబుదారీతనంతో సుపరిపాలన అందిస్తూ స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యసాధనకు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం, ప్రజలకు పారదర్శక పాలనను అందించడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోంది. భవిష్యత్తులో కూడా ముఖ్యమంత్రి ఆలోచనా విధానాన్ని అందుకుని స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారం దిశగా వైఎస్ఆర్ కడప జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేద్దామన్నారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ శాఖల వారీగా జిల్లాలో సాధించిన ప్రగతిని ఇంచార్జి కలెక్టర్ పవర్ పాయింట్ ద్వారా ఇంఛార్జి మంత్రికి వివరించారు. గత సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాలపై దాదాపు అన్నింటినీ పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాను రాష్ట్రంలోనే మోకా ప్రధాన హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసే దిశగా అడుగులేస్తున్నామన్నారు. ప్రస్తుతం రాజంపేట నియోజకవర్గం కూడా జిల్లాలో విలీనం కావడంతో 40 మండలాలతో రాష్ట్రంలోనే అతిపెద్ద జిల్లాగా వైఎస్ఆర్ కడప జిల్లా మారిందన్నారు. జిల్లాలో అత్యంత విలువైన భూగర్భ గనులు నాపరాయి, ముగ్గు రాళ్ళ గనులు, ఐరన్ ఓర్, ఇసుక వంటి గనులు విస్తారంగా ఉన్నాయన్నారు. జిల్లా ఆర్థిక వ్యవస్థలో ఈ మైన్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. జిల్లాలోని యువతకు ప్రపంచ స్థాయిలో నైపుణ్య విలువలను పెంపొందించే దిశగా "స్టార్ట్ అప్ కడప" సంస్థను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. దేశంలోని అన్ని రంగాల్లో నిష్ణాతులైన నిపుణులను ఈ వేదిక ద్వారా జిల్లా యువతకు.పరిచయం చేయడం, ప్రత్యేక నైపుణ్య విలువలను పెంపుదల చేసి.. విస్తృతమైన ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. జిల్లాలో పల్లె పండుగ ద్వారా సాంక్షన్ అయిన పనుల్లో గ్రామీణ రోడ్లు, కాంపౌండ్ వాల్స్, స్మశానాల ప్రహరీలు వంటి నిర్మాణాలను ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పూర్తి చేయడం జరిగిందన్నారు. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) వీబి జీ రామ్ జీ 2025" పథకం ద్వారా అత్యంత ప్రయోజనకరమైన అవకాశాలను అమలు చేయడంన్ జరుగుతుందన్నారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా.. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ ను వాడి, విద్యుత్ బిల్లుల ఖర్చును తగ్గించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. అలాగే సబ్సిడీతో డ్రిప్ ఆటోమేషన్ విధానం ద్వారా.. ఉద్యాన రైతులకు కలిగే ప్రయోజనాలపై రైతుల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అనేక అంశాలపై అధికారులతో సమీక్షించడం జరిగింది. సమస్యాత్మకంగా ఉన్న అనేక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో వ్యవసాయ సాగు విషయంలో జిల్లా రైతుల్లో కొంత అభద్రతా భావం నెలకొందని తెలిపారు. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళిత జిల్లాలోని అన్ని రిజర్వాయర్‌లలో నీటిని నిల్వచేసుకుని కడప జిల్లాతో పాటు రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేయాలని కోరారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో చాలా మంది అనర్హులు కుడా వికలాంగుల పెన్షన్ భృతిని పొందుతున్నారని అయితే అర్హతలు ఉంది కూడా చాలా మంది ప్రభుత్వ పెన్షన్ సదుపాయాన్ని పొందలేక పోతున్నారని.. సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అందుకు జిల్లా కలెక్టర్ స్పందించి ఈ విషయమై మరోసారి పునః పరిశీలి రీవెరిఫికేషన్ చేస్తామని తెలిపారు. కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ అత్యధికంగా పాల ఉత్పత్తులు ఉన్న పెండ్లిమర్రి మండలంలో పాల కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశాలను చూడాలని జిల్లా.కలెక్టర్‌కు తెలిపారు. రెవెన్యూ భూముల అన్యాక్రాంతంపై భూముల రికవరీ అయితే జరుగుతోందని.. అయితే అన్యాక్రాంతానికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని.. అపుడే వారికి భయం వుంటుందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు, మైదుకూరు నియోజకవర్గాల్లో కేవలం వ్యవసాయం మీదనే రైతులు ఆధారపడి సాగు చేస్తున్నారని ఆ నియోజకవర్గాల్లో కూడా ఉద్యాన సాగు పథకాలను అమలు చేస్తూ.. రైతుల్లో అవగాహన పెంపొందించాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి అభివృద్ధి పనుల్లో భాగంగా.. 6 నెలల క్రితం టెండర్ ప్రక్రియ పూర్తయి ఇంత వరకు.. పనులకు నోచుకోకపోవడంపై మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ... ఇరిగేషన్.ప్రాజెక్టుల పరిధిలోని కాలువల్లో మరమ్మతు పనులను రెగులర్ గా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

పోస్టర్, వీడియో ఆవిష్కరణ....

ఈ నెల 11, 12, 13వ తేదీల్లో గండికోట పర్యాటక క్షేత్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా, ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గండికోట ఉత్సవాలకు సంబంధించి జిల్లా ఇంచార్జి మంత్రి సవిత.. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గండికోట ఉత్సవాలు మన జిల్లా సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబింపజేసే వారసత్వ పండుగ అన్నారు. ఈ మూడు రోజుల మహోత్సవంలో మన జిల్లా సంస్కృతి, కళలను ప్రపంచ ప్రఖ్యాతం చేసేలా.. అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఈ ఉత్సవాలను రాష్ట్రస్థాయి పండుగగా, మన ప్రాంత ఉత్సవంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవుతూ విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, కడప ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీలు డిసి గోవింద రెడ్డి, రామసుబ్బారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్ నాయరణ బాబు, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే డా. సుధ, అప్కాబ్ (డిసిసిబి) చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, పలు కార్పోరేషన్ ల డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు రాజంపేట సబ్ కలెక్టర్ భావన, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ నోట్లు చలామణి చేసే అంతరాష్ట్ర ముఠా అరెస్ట్

రూ.2.10 లక్షల దొంగనోట్లు, 6 సెల్ఫోన్లు స్వాధీనం

మదనపల్లెక్రైమ్, జనవరి 7 ప్రభాతవార్త.

నకిలీ నోట్ల చలామణి కి పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను మంగళవారం ముదివేడు పోలీసులు పట్టుకున్నారు. నిందితుల నుంచి రూ.2.10 లక్షలు దొంగనోట్లు, 6 సెల్ఫోన్ల ను స్వాధీనం చేసుకుని బుధవారం డీఎస్పీ మహేంద్ర సమక్షంలో అరెస్ట్ చూపారు. అరెస్టుకు సంబంధించి డిఎస్పీ మహేంద్ర, రూరల్ సీఐ రవినాయక్, ముదివేడు ఎస్ఐ మధు రామచంద్రుడు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన 9 మంది ముఠాగా ఏర్పడి నకిలీ నోట్లను చలామణి చేస్తుండేవారన్నారు. కర్ణాటక రాష్ట్రం బెల్గావ్ కు చెందిన మహమ్మద్ జుబేర్ మకందర్, హైదరాబాద్ మాణిక్యరెడ్డి, సుమన్, సైమన్, రమణప్ప సత్యసాయి జిల్లా, రామగిరి మండలం, పేరూరు గ్రామానికి చెందిన వెంకటేష్, కురబలకోట మండలం అంగళ్లు కు చెందిన రమణప్ప లు ఏ1 ముద్దాయి నుంచి రూ. లక్ష ఒరిజినల్ నోట్లకు రూ.2 లక్షలు నకిలీ నోట్లు తీసుకునేవారు. ఆ నకిలీ నోట్లను జనావాస ప్రాంతాల్లో చలమణి చేసేవారు. ఈక్రమంలో 9 మంది నిందితులు కురబలకోట మండలం, దొమ్మున్నబావి వద్ద నోట్ల చెలామణి కోసం ప్రణాళిక రచించేందుకు మంగళవారం గుమికూడారు. సమాచారం అందుకున్న రూరల్ సిఐ రవినాయక్, ముదివేడు ఎస్ఐ మధు రామచంద్రుడు, క్రైమ్ పోలీసులు ప్రసాద్, చక్రపాణి తదితరులు సంఘటనా స్థలానికి వెళ్లి దాడి చేసి నిందితులను పట్టుకున్నారు. వీరిలో ఎ1, ఎ4, ఎ6 నిందితులు పరారు కాగా ఆరు మంది పట్టుబడ్డారు. నిందితుల వద్ద నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకుని, విచారణ అనంతరం వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. పరారీలో ఉన్న ముగ్గురు ముద్దాయిల కోసం గాలింపు చేస్తున్నామని త్వరలో వారిని పట్టుకుని అరెస్ట్ చేసి కేసును మరింత లోతుగా దర్యాప్తు చేస్తామని డీఎస్పీ వెల్లడించారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో చోరీ - విచారణ ప్రారంభించిన పోలీసులు

జనవరి 07 ఒంటిమిట్ట ప్రభాతవార్త

గ్రామంలోని ఇళ్లల్లో, దుకాణాల్లో దుండగులు దొంగతనాలకు పాల్పడడం ఒక ఎత్తు అయితే ఇంకొక కోణంలో చూస్తే ప్రభుత్వ కార్యాలయాలను సైతం వదిలిపెట్టకుండా చోరీలకు పాల్పడడం స్థానికులకు కొద్దిగా ఆశ్చర్యాలకు భయాందోళనలకు గురవుతున్నాయి. ఇది మండల కేంద్రమైన ఒంటిమిట్టలో జరగడం ఎంతో బాధాకరమైన అంశం. ఆంధ్ర భద్రాచలంగా పిలవబడే ఒంటిమిట్టకు తీరని మచ్చగా పరిగణిస్తున్నారు గ్రామస్తులు. ఒంటిమిట్ట మెయిన్ బస్టాండ్‌లోని పోలీస్ స్టేషన్కు కూతవేటు దూరంలో ఉన్న మండల పరిషత్ కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయంలో దుండగులు తాళాలు పగలగొట్టిన వైనం బుధవారం వెలుగులోకి వచ్చింది. తాళాలు పగలగొట్టి బీరువాలు తెరవడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. స్థానికులు తెలుసుకొని అధికారులకు సమాచారం అందించగా అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితులను పోలీసులకు తెలిపారు. చోరీకి పాల్పడిన సమయంలో దుండగులకు గాయాలవడంతో రక్తపు మరకల మాధారంగా దుండగులను కనిపెట్టేందుకు పోలీసులకు సులభతరమవుతుందన్నంలో ఎటువంటి సందేహం లేదు. సమాచారం అందిన వెంటనే ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది కార్యాలయాలకు చేరుకొని పరిస్థితిని గమనించి అధికారుల నుంచి వివరాలను తెలుసుకొని డాగ్ స్వాడ్ను రప్పించి దుండగులను పట్టుకునేందుకు ఆధారాలను సేకరించే ప్రయత్నంలో ఉన్నారు. నిందితులు పట్టుబడితే పోలీసులు నిర్వహించే దర్యాప్తులో మిగిలిన విషయాలు తెలియాల్సి ఉంది.

జిల్లా చేసేంతవరకు పోరాటం ఆగదు

రాయచోటి డిసెంబర్ 7 ప్రభాతవార్త

రాయచోటిని జిల్లా చేసే అంతవరకు మా పోరాటం ఆగదని అఖిలపక్ష కమిటీ నేతలు ప్రతిన భూనారు. రాయచోటి జిల్లా చిత్రపటాన్ని ప్రారంభించిన సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రెడ్డి కుమార్ 14 మండలాల కేంద్రంగా రాయచోటి జిల్లా చేయాలని ఆయన కోరారు. అందులకు అందరూ నినాదాలు చేశారు. జనవరి 7/ 2026 వరకు అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటిని రద్దుచేసి ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్దుకోవడానికి 14 మండలాల కేంద్రంగా ఉన్న రాయచోటిని ప్రత్యేక జిల్లా గా ప్రకటించాలని రిటైర్డ్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రెడ్డి కుమార్ అన్నారు. రాయచోటి జిల్లా చిత్రపటాన్ని ఆవిష్కరించడానికి అఖిలపక్ష కమిటీ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొని జిల్లా చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రాన్ని మార్చే ప్రసక్తి లేదని గత ఎన్నికల సందర్భంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడంతో ప్రజలు నమ్మకాన్ని పెంచుకొని వివిధ రకాల పెట్టుబడులు రాయచోటి కేంద్రంలో పెట్టుకున్నారని దీనితో అన్ని రంగాల ప్రజలు చుట్టుపక్క లమండలాలవాసులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఏర్పడిందని, ప్రభుత్వం చేసిన ఈ తప్పును సరిదిద్దుకోడానికి రాయచోటిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాల్సిందేనని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత న్యాయవాదుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ టి. ఈశ్వర్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, పౌర హక్కుల సంఘం నాయకులు రెడ్డయ్య రవిశంకర్ ఉపాధ్యాయ సంఘం నాయకులు హరిబాబు,రామచంద్ర రజకసంగం నాయకులు రమేష్, శ్రీనివాసులు. వడ్డెర విద్యావంతుల వేదిక జీవానందం, చల్లా రెడ్డెయ్య, చంద్రశేఖర్ భారత న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షులు ఆనంద్ కుమార్, ఐఏఎల్ నాయకులు నాగముని హోమయున్ రవిశంకర్, జగదీష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు నాయకులు కోటేశ్వరరావు, లంబాడినాయకులు శంకర్నాయక్, టీడీపీ రమణ, కాంగ్రెస్ నాయకులు చెన్నకృష్ణ, బాస్ నాయకులు తాతయ్య, ఎంఐఎం నాయకులు ఖాదర్ బాషా, విశ్రాంత ఉద్యోగులు రామచంద్ర బసిరెడ్డి, శ్రీనివాసులు, మేక రామచంద్ర రోశయ్య పి కృష్ణయ్య, జకరయ్య, టీవీ రమణ జనసేన నాయకులు రామా శ్రీనివాస్, బి ఆర్ఎస్ నాగార్జున, బి వి జి రామ్ జి చైర్మన్ రామచంద్రయ్య,పి వెంకటరమణ,బి వెంకటరమణ చిన్న లక్ష్మన్న, నాగయ్య, రవి.శ్రీరాములు, మరియు జిల్లాసాధన కమిటీ సభ్యులు,రాయచోటి ప్రజలు పాల్గొన్నారు.

బాల్యవివాహరహిత ఆంధ్రప్రదేశ్‌గా మారాలి

ఎర్రగుంట్ల, జనవరి 7, ప్రభాతవార్త

మండల పరిధిలోని పొట్లదుత్తి గ్రామంలో బాల వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా సిడిపిఓ కొండమ్మ మాట్లాడుతూ అమ్మాయిలకు 18 సంవత్సరాలు అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాత పెళ్లిళ్లు చేయాలని లేదంటే ఆ తర్వాత కలిగే నష్టాలు సమస్యల గురించి వారికి అవగాహన కల్పించి బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పి శివ ప్రతాప్ రెడ్డి సూపర్వైజర్ ఓబులమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో పలువురు ఎస్సైల బదిలీలు

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 7, ప్రభాతవార్త:

జిల్లాలో పలువురు ఎస్సైల బదిలీలకు కర్నూలు రేంజ్ డీఐజీ ఉత్తర్వులు విడుదల చేశారు. ఇందులో భాగంగా ప్రొద్దుటూరు వన్‌టౌన్ ఎస్సై సంజీవరెడ్డి బద్వేలుకు బదిలీ చేయడం జరిగింది. బద్వేలు ఎస్సై శ్రీకాంత్ ప్రొద్దుటూరు వన్‌టౌన్‌కు బదిలీ అయ్యారు. అలాగే రాజుపాలెం ఎస్సై వెంకటరమణ మైదుకూరుకు బదిలీపై వెళ్లారు. ఆర్‌కే వ్యాలీలో పనిచేసే ఎస్సై ప్రణయ్‌కుమార్‌రెడ్డి రాజుపాలెం బదిలీ అయ్యారు. ప్రొద్దుటూరు రూరల్ ఎస్సై అరుణ్‌రెడ్డి మైదుకూరుకు బదిలీ అయ్యారు. ప్రొద్దుటూరు 3వ పట్టణ ఎస్సై హనుమంత్ ఎర్రగుంట్లకు బదిలీ అయ్యారు. డీసీఆర్‌బీ కడపలో పనిచేసే ఎస్సై కృష్ణయ్య ప్రొద్దుటూరు 3వ పట్టణం స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

వాహనం ఢీకొని జింకకు గాయాలు..

ములకలచెరువు, జనవరి7, ప్రభాతవార్త:

మండలంలోని బురకాల కోట గ్రామం సమీపంలో బుధవారం మధ్యాహ్నం గుర్తుతెలియని వాహనం ఢీకొని జింకకు తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. ఇది గమనించిన టిడిపి నాయకుడు సుధాకర్ నాయుడు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం తెలియజేశాడు. సంఘటనా స్థలానికి అటవీ శాఖ వారు విచ్చేసి గాయపడిన జింకను సమీపంలోని పశువైద్యశాలకు తీసుకువెళ్లి చికిత్స చేయించారు. ఇలాంటి సంఘటనలు నిత్యం జరుగుతున్నాయి. రాత్రులందు వాహనాలు ఢీకొని ఎన్నో జింకలు మృతి చెందాయి. అటవీ శాఖ అధికారులు స్పందించి ఎక్కువగా జింకలు సంచరించే ప్రాంతాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేసి వాటి ప్రాణాలను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజల కోరుతున్నారు. ముఖ్యంగా పెద్దపాలెం, కదిరి రోడ్, పేటీఎం రోడ్డు, రంగసముద్రం రోడ్, బత్తుల పురం తదితర ప్రాంతాల్లో జింకలు ఎక్కువగా సంకరిస్తుంటాయి. ఈ ప్రదేశంలో బహిరంగ సూచిక బోర్డు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

స్వామిత్వ సర్వేపై అధికారులు చొరవ చూపండి

తంబళ్లపల్లె జనవరి 7 ప్రభాతవార్త :

మండలం లో అధికారులు స్వామిత్వ సర్వే త్వరగా పూర్తి చేయాలని స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి సూచించారు. బుధవారం ఆయన మండల కేంద్రం సమీపంలోని కాలనీలో తాగునీటి పైపులైన్ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి త్వరగా పూర్తిచేసి తాగునీటి సమస్య పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా పారిశుధ్యంపై దృష్టి సారించి జనవరి 26 తేదీకి ఎక్కడ చెత్త కనపడకుండా ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యం నెరవేర్చడానికి సహకరించాలన్నారు. అనంతరం మోడల్ స్కూల్ సందర్శించి పాఠశాల ఆవరణంలోని ప్రకృతి పెరటి తోట కూరగాయల సాగు పై అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని హితవు పలికారు. ఆయన వెంట ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, కార్యదర్శి శ్రీనివాసరావు, ఏఈఓ సురేష్, పద్మావతి, భాస్కర్, ప్రకృతి వ్యవసాయ ప్రతినిధులు పాల్గొన్నారు.

హైవే రోడ్డు ఆక్రమణలు పట్టించుకోరా?

ఎర్రగుంట్ల జనవరి 7, ప్రభాతవార్త

పట్టణంలో ప్రొద్దుటూరు రోడ్డులో మూడో కౌన్సిల్ వార్డులో ఫ్లైఓవర్ బ్రిడ్జి డౌన్లో హైవే రోడ్డు అంతా ఆక్రమించారని వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రా డేవిడ్ తెలిపారు. బుధవారం డేవిడ్ ఆక్రమణలకు గురైన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డేవిడ్ మాట్లాడుతూ వినాయక నగర్ లో రోడ్డుకు ఆనుకుని డ్రైనేజీ కాలువ వున్నా, దానిపై కూడా స్థిర నివాసాలు ఏర్పరచుకున్నారని తెలిపారు. రోడ్డు ఇరుకు అవడంతో, నిత్యం రద్దీగా వాహనాల రాకపోకలు ఉండటం వలన స్థానికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇదే దారిలో తిరుగుతున్న అధికారులు హైవే రోడ్డు ఆక్రమణలను ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. డ్రైనేజీ కాలువను పూడ్చేసారని, దీనివలన వర్షం వస్తే రోడ్డుపై నుంచి నీరు అంతా వీధులలోకి ప్రవహిస్తోందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకుని ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించాలని కోరారు.

పర్యాటక కేంద్రంగా శక్తిక్షేత్రం : గువ్వల

బోయకొండ(చౌడేపల్లి), జనవరి 7 ప్రభాతవార్త

స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు అధికారులు

ప్రముఖ శక్తిక్షేత

ద్విచక్ర వాహనదారునికి తీవ్ర గాయాలు

పీలేరు, జనవరి 7 ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయపడ్డ సంఘటన మండలంలోని ఠాణావడ్డిపల్లె వద్ద చోటు చేసుకుంది. వివరాలిలావున్నాయి. పీలేరు మండలం ముడుపులవేముల పంచాయతీ కాణావడ్డిపల్లెకు చెందిన సి. వెంకటేష్ (28) ద్విచక్రవాహనంలో యల్లంపల్లె నుంచి స్వగ్రామానికి బయలుదేరాడు. వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో వెంకటేష్కు ఎడమకాలు విరిగిపోయింది. తలకు బలమైన గాయమైంది. స్థానికుల సాయంతో క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం పీలేరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యార్థుల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించాలి

పీలేరు జనవరి 7 ప్రభాతవార్త:

విద్యార్థుల్లో జాతీయభావాన్ని పెంపొదిస్తామని ఏబీవీపీ అన్నమయ్య జిల్లా కన్వీనర్ సాయిహితేష్ అన్నారు. బుధవారం పీలేరులో ఏబీవీపీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి భావాలు పెంపొందించడానికి ఏబీవీపీ చురుగ్గా పని చేస్తోందని తెలిపారు. విద్యార్థుల సమస్యలపై పోరాటానికి తమ యూనియన్ ముందుంటుందని చెప్పారు. విద్యార్థులు స్వామి వివేకానంద ఆశయాలు కొనసాగించడానికి తమవంతు కృషి చేయాలన్నారు. అనంతరం 2026-27 విద్యా సంవత్సరానికి ఏబీవీపీ పీలేరు నూతన కమిటీని ఎన్నుకున్నారు. నగర కార్యదర్శిగా మనోజ్, ఉపాధ్యక్షుడుగా హర్షవర్తన్, సంయుక్త కార్యదర్శిగా భరత్ వివిధ విభాగాల కన్వీనర్లుగా సాయికిరణ్, రెడ్డిమోహన్, ఆదిశేషు, పూజారి హర్షవర్తన్, సంపత్, జయప్రకాష్, " రెడ్డినాయక్ కుమార్: ధనుష్, నాగసాయి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా త్యాగరాజస్వామి ఆరాధనా మహోత్సవం

ప్రొద్దుటూరు అర్బన్ జనవరి 7 ప్రభాతవార్త

స్థానిక వైఎంఆర్ కాలనీలో బుధవారం నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు శేషన్న సుబ్బరాయుడు ఆధ్వర్యంలో త్యాగరాజస్వామి ఆరాధనా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంలో త్యాగరాజస్వామి చిత్రపటాన్ని కొలువు దీర్చి ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పురవీధుల్లో మంగళవాయిద్యాల మధ్య అట్టహాసంగా ఊరేగించారు. దారివెంబడి భక్తులు కొబ్బరికాయలు కొట్టి కర్పూర హరతి ఇచ్చారు. భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ వేడుకలో వెంకటేశ్వరుని వేషధారణ అందరిని విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన నాయీబ్రాహ్మణ సంఘం. పెద్దలు, నాయీబ్రాహ్మణులు. సంగీత కారులు పాల్గొన్నారు.

ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం

పెండ్లిమర్రి, జనవరి 7, ప్రభాతవార్త:

బీజేపీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం పెండ్లిమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకట సుబ్బారెడ్డి, ఎస్సై మోహన్కుమార్ గౌడ్, ఏఎస్సై యాదవ్లు కళాశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఇంద్ర, బీజేపీ నాయకుడు రామ్మోహన్రెడ్డి, కళాశాల సిబ్బంది, గౌతంరెడ్డి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో గొర్రె మృతి

-మరో రెండు గొర్రెలకు గాయాలు

చౌడేపల్లి, జనవరి 7 ప్రభాతవార్త

కుక్కల దాడిలో గొర్రె మృతి చెందిన సంఘటన బుధవారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. బాధిత రైతుల కథనం మేరకు...మండలంలోని పెద్దకొండామర్రి పంచాయతీ కోటూరు నరసింహులు, రాజేష్లు గొర్రెల పై ఆధారపడి జీవిస్తున్నారు. ఈక్రమంలో గ్రామానికి సమీపంలో గొర్రెలను మేతకోసం తీసుకొని వెళుతుండగా వాటిపై కుక్కల దాడి చేసాయి. ఈ దాడిలో ఒక గొర్రె మృతి చెందగా మరో రెండు గొర్రెలు గాయపడ్డాయి. గ్రామంలో కుక్కల సంచారం అధికంగా వుందనీ, పాడి పరిశ్రమపై ఆధారపడి జీవించే తమకు కుక్కల తాకిడి అధికమైందని రైతులు వాపోతున్నారు.

వేతనాల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలి

పీలేరు జనవరి 7 ప్రభాతవార్త:

జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు బకాయి వేతనాల చెల్లింపుకు తగిన చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి. వెంకటరామయ్య జిల్లా పంచాయతీల అధికారిణి రాజమ్మ కు వినతి పత్రం సమర్పించారు. బుధవారం పీలేరుకు వచ్చిన డిపిఓను కలిసిన ఆయన పంచాయితీల్లో 99పనిచేస్తున్న కార్మికులతో పాటు స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లాలోని కొన్ని పంచాయతీల్లో కార్మికులకు 3 నుంచి 9 నెలల వరకు వేతనాలు రావాల్సి ఉందని తెలిపారు. అలాగే వాల్మీకిపురం పంచాయతీలో కార్మికుల నుంచి 8 నెలలుగా పిఎఫ్ వసూలు చేసి దాన్ని ఈపిఎఫ్ కు జమ చేయకపోవడం దారుణమని అన్నారు. కలకడ, గుర్రంకొండ, ఇతర పంచాయతీల్లో ఈఆర్ఐ బకాయిలు అధిక మొత్తంలో చెల్లించాల్సి ఉందని కూడా తెలియజేశారు. కార్మికులకు ప్రతినెల క్రమం తప్పక వేతనాలు చెల్లించేలా చూడాలని పలుమార్లు డిపిఓ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అయినా కొన్ని పంచాయితీల్లో తమ బొకాయిల చెల్లింపులో అధికారులు నిరక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఇకనైనా తమ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టకపోతే తాము నిరవధిక సమ్మెకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు.

అనారోగ్యంతో మెడికల్ షాప్ యజమాని మృతి

ములకలచెరువు జనవరి 7, ప్రభాతవార్త

ములకలచెరువు మండలంలోని పిటియం రోడ్డులో మాధురి మెడికల్ షాప్ యజమాని నంద్యాల హరికృష్ణ అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. ఉదయం ఏడు గంటలకు తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో భార్య ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళింది. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు కలరు. భార్య ప్రతిమ సౌజన్యకుమారి (35), కుమార్తె సన్వి(13)కుమారుడు సామ్సన్ (11) కలరు.అతని మృతితో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు కన్నీరు మున్నీరయ్యారు.

కారును ఢీకొన్న ఆర్టీసీ బస్సు - తప్పిన పెను ప్రమాదం

నందలూరు, జనవరి 7 ప్రభాతవార్త:

కడప-చెన్నై జాతీయ రహదారిలోని చెయ్యేరు వంతెన వద్ద బుధవారం మధ్యాహ్నం స్వల్ప ప్రమాదం చోటుచేసుకుంది. కడప నుంచి తిరుపతికి వెళ్తున్న ఆర్టీసీ బస్సుకు అకస్మాత్తుగా ఓ ఆవు అడ్డురావడంతో, దానిని తప్పించబోయిన క్రమంలో రోడ్డు పక్కన నిలిపి ఉంచిన కారును బస్సు ఢీకొంది. ఈ ఘటనలో కారులో ఉన్నవారికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు. అయితే కారుకు వెనుక భాగంలో పాక్షికంగా నష్టం వాటిల్లింది. ఘటనతో కొద్దిసేపు ట్రాఫిక్కు అంతరాయం కలిగినా, పోలీసులు చర్యలు తీసుకోవడంతో పరిస్థితి సాధారణ స్థితికి చేరుకుంది.

నేడు మండల సర్వసభ్య సమావేశం.

కురబలకోట జనవరి 7 ప్రభాత వర్త

కురబలకోట మండల సర్వసభ్య సమావేశం గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తామని ఎంపీడీవో సి గంగయ్య తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీపీ ఎంజీ .భూదేవి అధ్యక్షతన ఈ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశానికి జడ్పిటిసి ఎంపీటీసీలు ,సర్పంచులు హాజరు కావాలన్నారు. వివిధ శాఖల అధికారులందరూ తప్పనిసరిగా సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

క్రికెట్ క్రీడా మైదానం రెడీ..

బ్రహ్మంగారిమఠం జనవరి 07 ప్రభాతవార్త

మండల కేంద్రం లోని తెలుగు గంగ ప్రాజెక్టు మైదానం నందు సంక్రాంతి సంబరాల సందర్భంగా క్రికెట్ పోటీలను ఈనెల 10న క్రికెట్ టోర్నమెంట్ జరుపుతున్నామని క్రికెట్ ఆర్గనైజర్ చాపాటి సురేష్ కుమార్ రెడ్డి తెలిపారు. క్రికెట్ క్రీడ మైదానానికి మరియు ట్రోపి మరియు టోర్నమెంట్ కి కిట్టు స్పాన్సర్లు టీడీపీ నాయకులు ముడుమాల పోలిరెడ్డి, శ్రీయపురెడ్డి శ్రీనివాసులరెడ్డి అన్ని విధాలా సహకరించరని అన్నారు. ప్రథమ బహుమతి 50116 రూపాయలను టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జున రెడ్డి, రెండవ బహుమతి 25116 రూపాయలను సింగిల్ విండో ప్రెసిడెంట్ యల్లటూరు సాంబశివా రెడ్డి, పూజా శివయ్య యాదవ్, మ్యాన్ ఆఫ్ ది సీరిస్ 5116 రూపాయలను అవుల దస్తగిరి నాయుడు, స్పాన్సర్ల గా వున్నారని చాపాటి సురేష్ కుమార్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో క్రీడలు జరుపుకోవాలని, ప్రతి ఒక్కరు సేఫ్టీ కిట్టును ధరించి ఆడుకోవాలని ఎవ్వరూ కూడా అల్లర్లు చేయకుండా ప్రశాంతంగా అ అడాలని న్యాయ నిర్ణేతలు మాటే ఫైనల్ మాటని ఆయన తగు సూచనలను క్రికెటర్లకు సూచించారు.

మొక్కల పెంపకంతో ఆరోగ్య రక్షణ..

వేంపల్లి: జనవరి 07 (ప్రభాతవార్త)

మొక్కల పెంపకం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు ఆరోగ్యానికి రక్షణ పొందవచ్చని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో మానవత మాసాంతర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన హజరై మాట్లాడారు. ఉత్తమ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములై సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని, మానవత విలువలతో నిస్సహాయత, నిరాశ్రయుల పట్ల బాధ్యత కలిగి ఉండాలని కోరారు. అలాగే ప్రతి మానవత కుటుంబ సభ్యుడు దీనికి అనుగుణంగా పని చేయాలని సూచించారు. మానవత ద్వారా చేసే ప్రతి కార్యక్రమాన్ని మరింత వృద్ధి సాధించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం అని, ప్రజల ఆరోగ్య రక్షణకు దోహద పడలన్నారు. అలాగే చక్రాయపేట మండలం, గడ్డంవారిపల్లి గ్రామానికి చెందిన సిపి పుల్లారెడ్డి జ్ఞాపకార్థం వీరి కుమారుడు సిపి హేమసుందర్ రెడ్డి, కుమార్తె రాధిక, అల్లుడు వసంత రామకృష్ణారెడ్డి ల సహకారంతో బాడీ ఫ్రీజర్ ని వితరణ చేశారు. వీటిని రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందరెడ్డి, కార్యదర్శి సుబ్బయ్య, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు సుబ్బారెడ్డి, సుబ్బరాయుడు, వేంపల్లె శాఖ ఛైర్మన్ కాబంద్రెడ్డి చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు డా.యోగీశ్వర్ బాబు, సహాయ ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ, ఇతరత్రా సభ్యులు జయచంద్రారెడ్డి, శివారెడ్డి, దిలీప్, గంగయ్య, సుభాష్, బాలాజీ, చలపతి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ, బాబు, జగన్ రాయలసీమ ద్రోహులు

వేంపల్లె: జనవరి:07:(ప్రభాత వార్త)

ప్రధాని మోడీ, ఏపి సిఎం చంద్రబాబు, మాజీ సిఎం జగన్ రాయలసీమ ద్రోహులని ఏపిసిసి నేత డా.నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. వీరి ఇరువురు పార్టీల నేతలు పరస్పరం పొగడ్తలు, విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. గత పదకొండు ఏళ్లుగా కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్నారని, రాష్ట్రానికి అనేక అన్యాయాలు జరిగాయన్నారు. సంజీవిని ప్రత్యేకహోదా అమలు, రాజధాని, హైకోర్టు ఒకదానిని రాయలసీమలో ఏర్పాటు కాలేదన్నారు. ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు కూడా ఇవ్వలేదన్నారు. సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు కాలేదని, దుగరాజపట్నం ఓడరేవు నిర్మాణం చేయలేదన్నారు. అలాగే కాంగ్రెస్ హయాంలో నూతన రైల్వేమార్గం మంజూరు చేసి, పెండ్లిమర్రి వరకు నిర్మాణం పూర్తి చేసిందని తర్వాత పనులు ఆగిపోయినట్లు వెల్లడించారు. కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు. గాలేరునగరి, హంద్రీనీవా, తెలుగుగంగ సాగునీటి ప్రాజెక్టుల కింద ఒక్క ఎకరాకు కూడా సాగునీరు ఇవ్వలేదన్నారు. నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితి ఇలా ఉంటే కొత్త ప్రాజెక్టులు చేపడుతామనడం హాస్యాస్పదమన్నారు. వీటి నిర్మాణాలు పూర్తి చేసి, ఆతర్వాత కొత్త ప్రాజెక్టులపై ఆలోచించడం మంచిదని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఉచిత వైద్య శిబిరం

పోరుమామిళ్ల రూరల్, జనవరి 7 ప్రభాతవార్త:

అమరగంపల్లె గ్రామ పరిధిలోని బాలమ్మ సత్రంలో మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్రయాన్స్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ అమితా రెడ్డి నేతృత్వంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరం ద్వారా 70 మంది వృద్ధులు , మానసిక వికలాంగులకు అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఫౌండేషన్ ఛైర్మన్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ శిబిరంలో బ్రయాన్స్ హాస్పిటల్ వైద్య బృందంతో పాటు మదర్ థెరెసా ఫౌండేషన్ వాలంటీర్లు భాష అస్లాం, మురళి, నవీన్, ప్రశాంత్, సాగర్, ప్రశాంత్ ప్రేమ్, సలీం తదితరులు పాల్గొని సేవలందించారు. ఈ సందర్భంగా బాలమ్మ సత్రం నిర్వాహకురాలు సిస్టర్ జోసిఫర్ మదర్ థెరెసా ఫౌండేషన్కు, వైద్య బృందానికి, వాలంటీర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పేదలు, వృద్ధులు, వికలాంగులకు నిరంతరం సేవలందించడమే లక్ష్యంగా మదర్ థెరెసా ఫౌండేషన్ చేపడుతున్న ఈ కార్యక్రమం ప్రజల నుండి విశేష ప్రశంసలు లభించాయి.

ట్రాఫిక్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సుధాకర్ రెడ్డి

రాయచోటి టౌన్ జనవరి 7 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా,రాయచోటి పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సుధాకర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాయచోటి పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య అధికమవుతున్న కారణంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్ లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా వాహన రికార్డులు కలిగి ఉండాలని తెలిపారు. వాహనాలు ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలిగించరాదని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.

ఉపాధి పనులు పూర్తి చేయాలి

చాపాడు. జనవరి7.ప్రభాతవార్త :

ఉపాధి హామీ పథకం పేరు మార్పు తరుణంలో మంజూరైనపనులను ఈ నెలాఖరు కుపూర్తి చేయాలని ఎమ్మెల్యేపుట్టా సుధాకర్ యాదవ్ సూచించారు. బుధవారం మండలంలోని పల్లవోలు గ్రామం నందు పదిలక్షలఉపాధినిధులతో నిర్మించే,సిసి, రోడ్డు నిర్మాణానికి భూమిపూజచేపట్టారు. ఈ సందర్భంగా మార్చి నెల తర్వాత ఉపాధి హామీ పథకం పేరుమార్పుచేసిసాఫ్ట్వేర్ అప్డేట్ అవడంతో ఉపాధి పథకం ద్వారా మంజూరైనటువంటి పనులైన , సిసి రోడ్లు, స్మశాన వాటికలు, మినీ గోకులం షెడ్లనువెంటనే ప్రారంభించిత్వరతగతి నపూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీర కిషోర్, డిప్యూటీ ఎంపీడీవో హరినాథ, పంచాయతీరాజ్ ఏఈ చంద్రమోళి, మండల టిడిపి అధ్యక్షుడు అన్నవరం సుధాకర్ రెడ్డి, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ వైస్ చైర్మన్ ద్వారశ్లగురి విరెడ్డి, టిడిపి పార్లమెంటరీ అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి, అల్లాడుపల్లె సొసైటీ చైర్మన్ నరసింహారెడ్డి, మాజీ టిడిపి మండల అధ్యక్షుడు వై వెంకట సుబ్బారెడ్డి, స్థానిక నాయకులు మొగిలి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

పీలేరు జనవరి 7 ప్రభాతవార్త:

భూములను పరిశీలిస్తున్న తహసిల్దార్ శివకుమార్

మండలంలోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని తహసిల్దార్ శివకుమార్ బుధవారం అయినా పీలేరు మండలంలోని ముటేషన్ చేసుకున్న వారి భూములను తహసిల్దారు సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పేరు మార్పు కోసం చేసుకున్న దరఖాస్తులు చాలా కాలం నుంచి పెండింగ్లో ఉన్నాయన్నారు వీటన్నిటిని పరిష్కరించేదానికి క్షేత్రస్థాయికి వెళ్లి భూములను పరిశీలిస్తున్నామని తహసిల్దార్ చెప్పారు. ముటేషన్ చేసుకున్న రైతులందరికీ సమస్య పరిష్కరిస్తామని ఆందోళన చెందనవసరం లేదని తహసిల్దార్ వివరించారు .కోర్టు వివాదాలు భూములపై కోర్టు ఆదేశాలు చివరకు వేసి చూడాల్సిన పరిస్థితి ఉందని బాగా పరిష్కారం చేసుకున్న వారికి సంబంధిత ధ్రువపత్రాలు జతచేసి దరఖాస్తు చేసుకుంటే పేరు మార్పు చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ వివరించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఉల్లి రైతుకు నష్టపరిహారం అందించాలి.

ఎర్రగుంట్ల జనవరి 7, ప్రభాతవార్త

స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం నందు బుధవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఎర్రగుంట్ల మండల సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉల్లి రైతులు సాగు చేసిన రైతులతో పాటు, కౌలు రైతులు కూడా ఉల్లి సాగు చేశారని. అయితే కౌలుదార్లకు నష్టపరిహారం ఇవ్వడంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం అత్యంత బాధాకరం. ఈ క్రాప్ట్ చేసిన కౌలు రైతులకు ప్రభుత్వం చేస్తున్న సాయాన్ని అందించే విధంగా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టాలని అలా కాకుండా నామ్ కావస్తే ఈక్రాప్ చేసి కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా చూడడం సరైనది కాదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అభిప్రాయపడుతున్నది. అదే పద్ధతిలో వాస్తవంగా సాగుచేసిన రైతులు ఉదాహరణకు ఆ ఎకరాలు రైతు ఉల్లి పంట పెడితే కేవలం మూడున్నర ఎకరాకల కు మాత్రమే నష్టపరిహారం అందే విధంగా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపడుతుందని కావున సాగు చేసిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. అలా కాని పక్షంలో నష్టపరిహారపు రాని రైతులతో జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం. కార్యక్రమంలో ఎర్రగుంట్ల మండల ఎంపిటిసి, ఉపాధ్యక్షులు మల్లు వెంకట మోహన్ రెడ్డి, వైయస్సార్ పార్టీ రైతు విభాగం నాయకులు దాసరి రమణారెడ్డి, వైయస్సార్ పార్టీ నాయకులు యు చంద్రమోహన్ రెడ్డి, రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు చిన్నపరెడ్డి, ఎం శివశంకర్ రెడ్డి, ఎస్ వెంకట్ రెడ్డి, ఎం నారాయణ, బొమ్ము రామకృష్ణారెడ్డి, రుద్ర ఉత్తమ రెడ్డి, వి వెంకటసుబ్బయ్య, అమూల్య గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఎర్రగుంట్ల జనవరి 7, ప్రభాతవార్త :

సహకార పరపతి సంఘం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి డిమాండ్ చేస్తూ. బుధవారం ఎర్రగుంట్ల డిసిసి బ్యాంకు ఎదుట సహకార పరపతి సంఘాల సీఈవోలు, సిబ్బంది ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సున్నపురాళ్లపల్లి సొసైటీ ముఖ్య కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జీవో.36ను వెంటనే అమలు చేయలని, 2019-2024 కాలపు పెండింగ్లో ఉన్న వేతన సవరణలు చేసి, అప్పటివరకు మధ్యంతర భృతిని చెల్లించాలన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరి వీడి తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో సీఈవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదం లో వ్యక్తి మృతి..

బ్రహ్మంగారిమఠం జనవరి 07 ప్రభాతవార్త

బళ్ళారి టు కృష్ణపట్నం విబీ67 జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదంలో బద్వేల్ మండలం లక్ష్మీపాలెం గ్రామానికి చెందిన మునీశ్వర్ 30 అక్కడిక్కడే మృతి చెందాడు. వివరాలేకెళ్తే వృత్తిరిత్యా బెంగళూరులో డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తూ ఉండేవాడు.అయితే సంక్రాంతి పండుగ వస్తుండడంతో బెంగళూరు నుంచి బద్వేలుకు బైక్ పై బయలుదేరాడు. అయితే ఓ పది నిమిషాలు అయితే ఇంటికి చేరుకునే లోపే ఇంతలోపే అతనిని మృత్యువు వెంటాండింది. ఇంటికి వెళ్లి భార్యా బిడ్డలను తల్లిదండ్రులను చూసుకోవాల్సిన మునీశ్వర్ అనంత లోకాలకు వెళ్లాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మునీశ్వర్ చనిపోయాడు అన్న వార్త జీర్ణించుకోలేక బోరున విలపిస్తున్న ఘటన చూసి అందరినీ కలచి వేసింది.మృతుడికి భార్య ఒక పాప ఉన్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న బి.మఠం పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

వెంకట సుబ్బమ్మకు నివాళి

పోరుమామిళ్ల రూరల్, జనవరి 7 ప్రభాతవార్త:

రాళ్లపల్లి వెంకటసుబ్బయ్య తల్లి వెంకట సుబ్బమ్మ అనారోగ్య కారణంగా పరమపదించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ వైసిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి, పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు.

పులివెందులను అభివృద్ధి చేసిన ఘనత వైఎస్ కుటుంబానిదే

పులివెందుల, జనవరి 7, ప్రభాతవార్త

పులివెందులకు కృష్ణా జలాలను తీసుకురావడంలోను పులివెందుల ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన ఘనత వైఎస్ కుటుంబ సభ్యులదే అని మా మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, చిన్నప్ప ల గురించి మాట్లాడే అర్హత మీకు లేదనీ వైసీపీ నాయకులు గజ్జల భాస్కర్ రెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ విజయ్ తదితర నాయకులు అన్నారు. బుధవారం స్థానిక జగన్ కం కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ కుటుంబ సభ్యుల వైయస్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని మా నాయకులు, కౌన్సిలర్ లు కరోనా సమయం లోకూడా ప్రతి కుటుంబానికి మంచి చేశామని కేవలం మాటలు తప్ప ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలు ఒక్కటంటే ఒక్కటి కూడా మీ పాలనలో జరగలేదనీ అన్నారు. ఒక ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధిని అవహేళనగా బాడీ షేమింగ్ చేయడం మీ సంస్కారానికి నిదర్శనం అన్నారు. ప్రెస్ మీట్ మాట్లాడటం కాదు రాజకీయ నాయకులకు హుందాతనం గా ఉండాలి నోరు అదుపులో పెట్టుకోవాల్సింది మేము కాదు, సంస్కారంతో మాట్లాడటం మీరు నేర్చుకోవాలన్నారు. కొంత మంది మా పార్టీ నుంచి మీ కండువా కప్పుకున్న వ్యక్తులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం తప్ప ప్రజల అవసరాల కోసం ఏనాడూ మా నాయకుడిని అడిగినది లేదు అని సాక్షాత్తు పులివెందుల రూరల్ మండల ప్రజలే చెబుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుండి విద్యార్థులు రైతులు, మహిళలు, ఉద్యోగులకు ఏ ఒక్కరికి మేలు జరగలేదనీ ప్రతి ఒక్కరూ ఇబ్బంది పడుతున్నారనీ ఇకపోతే వృద్ధులకు వితంతువులకు ఒక్కటంటే ఒక్కటి కూడా క్రొత్త పెన్షన్ మంజూరు చేయకపోగా ఉన్న పెన్షన

కూటమి హయాంలోనే అభివృద్ధి

లక్కిరెడ్డిపల్లి జనవరి 7 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వంలో ఆసుపత్రులు ఎంతో అభివృద్ధి చెందాయని రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని మంత్రి సోదరుడు నియోజకవర్గ టిడిపి యువనేత డాక్టర్ మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రిలో ఆయుష్ ఆసుపత్రికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్పుల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు లక్కిరెడ్డిపల్లిలో ఆయూష్ భవనాన్ని నియమిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ వెంకటరామరాజు మాజీ మండల టిడిపి అధ్యక్షుడు శంకరపు జయరాం మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి ఆసుపత్రి సూపర్డెంట్ విష్ణు శివప్రసాద్ డాక్టర్లు భరత్ శివప్రసాద్ మహేశ్వర్ సులోచన కీర్తి రెడ్డి సింధుజ ఉమాదేవి రాష్ట్ర దళిత ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు ఓబులేసు సింగల్ గుండా అధ్యక్షుడు లక్ష్మిరాజు మధ్యరే వాళ్ళ సింగల్ ఎండ్ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి సర్పంచులు లక్ష్మీనారాయణ కేశవయ్య టిడిపి నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్ టిడిపి సీనియర్ నాయకుడు సిద్ధంగా వెంకటరామిరెడ్డి డీలర్ల సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు పార్లమెంట్ అధికార ప్రతినిధి రమ్య రాయల్ టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతే దేశానికి వెన్నుముక

లక్కిరెడ్డిపల్లి జనవరి 7 ప్రభాతవార్త

రైతే దేశానికి వెన్నుముక లాంటి వాడని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుణ్యమన్న రంగారెడ్డి పేర్కొన్నారు బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రైతు క్యాలెండరు తాసిల్దార్ క్రాంతికుమార్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బిడ్డలు ఎంతోమంది ఐఏఎస్ ఐపీఎస్ చదివారని రైతు బాగుంటే దేశం బాగుంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి సిద్ధిగల శ్రీనివాసులు ఆరే రాజేష్ రైతులు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరి : ఎంవిఐ సుప్రియ

పుంగనూరు జనవరి 7 ప్రభాతవార్త

హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని ఎంవిఐ సుప్రియ అన్నారు పట్టణంలోని బుధవారం రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కొత్తయిండ్లు అన్న క్యాంటీన్ నుంచి ఎన్‌టిఆర్ కూడలి వరకు సాగింది. ఎంవీఐ సుప్రియ మాట్లాడుతూ ప్రాణాలు అత్యంత విలువైనవని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

ఎడ్యుకేషన్ జనవరి 7 ప్రభాతవార్త :

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవితకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం నిరక్ష్యం వలన పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో ఇంజనీరింగ్, డిగ్రీ, నర్సింగ్, ఎంబీఏ ,ఎంసీఏ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు కోర్సులు పూర్తయినా కూడా ఉన్నత చదువులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నారని, తద్వారా ఉన్నత చదువులు వెళ్లే దానికి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేసేటట్లు చర్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకోవాలని మంత్రి సవితకి విజ్ఞప్తి చేశారు.

విద్యుత్‌కు అంతరాయం

తొండూరు జనవరి 7 ప్రభాతవార్త :

మండలంలో 08వ తేదీ, గురువారం ఉదయం 09.30 గంటల నుండి మధ్యాహ్నం 13:30గంటల వరకు విద్యుత్కు అంతరాయం కలుగును నాలుగు వరుసల రహదారి మరమ్మత్తుల జరుగుతున్నవి దీనివలన 11కెవి మల్లెల టౌన్ ఫీడర్ లైన్ షిఫ్టింగ్ వర్కు కారణంగా 33/11 కె.వి మల్లెల సబ్ స్టేషన్ పరిధిలో మల్లెల గ్రామములోని గ్రామప్రజలు మరియు రైతులందరూ సహకరించవలసినదిగా విద్యుత్ ఏయిబాల సంజీవులు తెలియజేశారు.

నేడు విద్యుత్‌లో అంతరాయం

అక్కిరెడ్డిపల్లి జనవరి 7 ప్రభాతవార్త

మండలంలోని సబ్ స్టేషన్‌లకు విద్యతో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారి హరినాథ ఒక ప్రకటనలో తెలిపారు మేన్ లైన్ 132 /33 సురకవారపల్లి సబ్ స్టేషన్ నందు పనులు జరుగుతున్న కారణంగా విద్యుత్తు నిలిపివేయడం జరుగుతుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన తెలియజేశారు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు.

కారు ఢీకొని కూలి మృతి

మదనపల్లెక్రైమ్, జనవరి 7 ప్రభాతవార్త.

కారు ఢీకొని కూలీ మృతి చెందాడు. ఈ సంఘటన బుధవారం బి.కొత్తకోట మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గట్టు పంచాయతీ పేగలపెంట గ్రామానికి చెందిన రైతుకూలీ రామకృష్ణ (50) ద్విచక్ర వాహనంలో గట్టులో జరుగుతున్న వారపు సంతకు వెళ్ళాడు. సంతలో కూరగాయలు కొనుగోలు చేసుకుని ద్విచక్రవాహంలో ఇంటికి వెళుతుండగా వెనకవైపు నుంచి అతి వేగంగా వచ్చిన కారు ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితున్ని స్థానికులు 108 లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించడంతో రామకృష్ణ మృతి చెందాడు. మృతుడికి భార్య లక్ష్మీదేవి, కుమార్తె రెడ్డమ్మ ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులు క్రమశిక్షణ సేవాభావం కలిగి ఉండాలి

పెద్దమండెం జనవరి 7 ప్రభాతవార్త

దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యార్థులు క్రమశిక్షణతో సేవాభావం కలిగి ఉండాలని ఎంఈఓ మనోహర్ అన్నారు బుధవారం ఆపేపల్లి పంచాయతీలోని మోడల్ ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి వివేకానంద రెడ్డి ప్రతిమలు విద్యార్థులకు స్కూట్ యూనిఫామ్‌లు టోపీలు అందించారు. వీటిని బిజెపి నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ సేవాభావంతో ఉండాలని విద్యలో బాగా రాణించి ఉన్నత స్థాయిలో ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు దేశానికి గుర్తింపు తీసుకురావాలని అన్నారు ఎంపీడీవో శ్రీధర్ మాట్లాడుతూ చదువులో బాగా రాణించి దేశం గర్వపడేలా సాధించాలని కోరారు అలాగే పరిసరాలు పరిశుభ్రత వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి సేవాభావంతో వెలగాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ సిద్ధారెడ్డి విశ్వనాథ రెడ్డి ఎంపీటీసీ గీత రామిరెడ్డి పంచాయతీ కార్యదర్శి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కిటకిటలాడుతున్న ఇస్తిమా ప్రదేశం

రామసముద్రం జనవరి 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని దిగువ పేటలో ఇస్తిమా ప్రారంభమైంది వివిధ ప్రాంతాలనుండి భారీగా తరలివస్తున్న ముస్లిం సోదరులు కిటకిటలాడుతున్న ఇస్తిమా ప్రాంగణం ఏర్పాట్లను పరిశీలించిన మతపెద్దలు, కమిటీ సభ్యులు, బుధవారం మధ్యాహ్నం ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పలువురు మతగురువులు మాట్లాడుతూ ప్రవక్త చూపిన మార్గంలో మనమందరం నడవాలని, ఆయన బోధన మనకు స్ఫూర్తి కావాలని, ప్రతిఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. ఇస్తిమా ప్రదేశాన్ని ఏర్పాట్లను మండల ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి బుధవారం పరిశీలించారు ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ ను నియంత్రిస్తూ, రోడ్డుకు ఇరువైపులా నిలిపిన వాహనాలను తొలగించడం జరిగిందని. ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా నిఘా ఉంచామని పెద్దసంఖ్యలో స్పెషల్ పోలీస్ సిబ్బంది ఉంచామని సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

కురబలకోట జనవరి 7 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షుడు శెట్టి సీతారాం బాబు భరోసా ఇచ్చారు. ఆయన కురాబలకోట మండలం అంగళ్ళుగ్రామం కమతంపల్లి, కమతంపల్లి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజలను కనీస సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. కనీస సౌకర్యాలు కల్పన పై ఆరా తీశారు. సమస్యలను పార్టీ అధిష్టానానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకట్రామయ్య నాయుడు, గుర్రాల వెంకటరమణ, మేస్త్రి రమణ, సుధాకర్, రమేష్, మాస్తాను, శెట్టి శ్రీనివాసులు పద్మావతమ్మ, ప్రభాకర, కాకర్ల శీన ఆలమల్లి వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

సోమల జనవరి 7 (ప్రభాతవార్త)

స్థానిక మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయం లో బుధవారం సాయంత్రం ఎస్ టి యు క్యాలెండర్ ఆవిష్కరించారు. ఎస్‌టియు మండల అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఐక్యంగా ఉండి తమ డిమాండ్లను పరిష్కరించుకోవాలని కోరారు. పెండింగ్ లో ఉన్న బకాయిలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు విజయ కుమారి, శివ రత్నమ్మ, రాష్ట్ర ఎస్ టి యు సహకార దర్శి జగన్మోహన్ రెడ్డి, శ్రీనివాసులు, రామ్మోహన్, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

సాగు చేసిన ప్రతి పంట నమోదు తప్పనిసరి

ముద్దనూరు, జనవరి, 07 ప్రభాతవార్త:

రైతులు సాగు చేసిన ప్రతి పంటను రైతు సేవా కేంద్ర సిబ్బందితో పట్టణ మోదు నిర్వహించుకోవాలని బుధవారం కోనాపురం, మాదన్నగారిపల్లె గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఏడిఏ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. పంట నమోదులో ఏవైనా సమస్యలు ఉంటే ఈ పంట యాప్ ద్వారా రైతు సేవా కేంద్ర సిబ్బందితో తమ ఫోన్లో ద్వారానే సరిదిద్దుకోవచ్చునని ఏడిఏ, ఏవో వెంకటకృష్ణారెడ్డి రైతులకు తెలియజేశారు. అనంతరం రైతులు సాగు చేసిన కంది మినుము తదితర పంటలను పరిశీలించి పంటలపై చీడపీడల ఉధృతి అధికంగా ఉందని తగు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది గ్రామ విహెచ్ ఏ ప్రశాంత్ కుమార్, ధరణి, ఆత్మ బిటియం రవి కుమార్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీలో రూ 78వేలు రికవరీ

తంబళ్లపల్లె జనవరి 7 ప్రభాతవార్త ః

మండలంలో జరిగిన ఉపాధి హామీపై జరిగిన సామాజిక తనిఖీలో రూ 78వేలు రికవరీకి జిల్లా డ్వామా పీడీ వెంకటరత్నం ఆదేశించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఉపాధి హామీ పనులపై బహిరంగ విచారణ సభ జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని 21 పంచాయతీలకు సంబంధించి జరిగిన ఉపాధి పనులపై పంచాయతీల వారీగా విచారణ జరిపారు. మండలంలో అత్యధికంగా గంగిరెడ్డిపల్లి పంచాయతీలో ఉపాధి హామీ బిల్లులు ఉద్యోగులకు చేసి నిధులు దుర్వినియోగం జరిగినట్లు విచారణలో వెల్లడైంది. ఇందుకు సంబంధించి రూ41,834, వెయ్యి అపరాధ రుసుము పీ.డీ రికవరీకి ఆదేశించారు. పలు పంచాయతీలలో ఉపాధి హామీలో నాటిన మొక్కలు చనిపోవడంతో పీ డీ మందలించి వెంటనే మొక్కలు నాటించాలని ఆదేశించారు. భవిష్యత్తులో వీబిజి రాంజీ ఉపాధి హామీ పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లబ్ధి ద్వారా నూతన ఒరవడి సృష్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి నందకుమార్ రెడ్డి, అంబుడ్స్ మెన్ శ్రీరాములు, ఎంపీడీవో బాపూజీ పట్నాయక్,ఎస్ ఆర్ పి సూర్య చక్ర, తిరుమలేష్, ఏపీవో అంజనప్ప, పి ఆర్ ఏ ఈ రమణ, కంప్యూటర్ ఆపరేటర్లు రమేష్, ఆయేషా,టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, మాజీ జడ్పిటిసి రామచంద్ర, టిడిపి నాయకులు ఉత్తమ రెడ్డి, రామాంజులు, ఈసీలు మహేష్, రామన్న, టి ఏ లు సుజాత, పుష్ప కుమారి, బాలగంగాధర్, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

లక్కీ డిప్ ద్వారా బహుమతుల ప్రధానం

ప్రొద్దుటూరు జనవరి 7 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు డిపోలో కార్గో నందు డోర్ డెలివరీ చేసినవారికి కొత్తాస్ వారి సౌజన్యంతో లక్కీ డిప్ ద్వారా బుధవారం డిపో మేనేజర్ గంగాధర్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఎస్ భాషా ప్రథమ బహుమతి పొందగా రెండవ బహుమతి కే సుబ్బయ్య మూడవ బహుమతి బి బాలసుబ్బారెడ్డి కి అందించారు. డోర్ డెలివరీ సౌకర్యం ఈనెల 19వ తేదీ వరకు ఉందని వినియోగదారులకు డోర్ డెలివరీ చేసి బహుమతులు పొందగలరని డిపో మేనేజర్ తెలిపారు.

ధర్మవరం రైలు ఇక ముద్దనూరులో ఆగుతుంది

ముద్దనూరు,జనవరి07, ప్రభాతవార్త:

ధర్మవరం మచిలీపట్నం ఎక్స్ ప్రెస్ రైలు ఇకనుంచి ముద్దనూరు రైల్వే స్టేషన్లో ఆపుతున్నట్లు రైల్వే కేంద్ర మంత్రి ఉత్తర్వులు జారీ చేయడంతో ఎంపీ అవినాష్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ముద్దనూరు పట్టణ ప్రజలు ఆర్యవైశ్య సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి ముద్దనూరు రైల్వే స్టేషన్లో ధర్మవరం మచిలీపట్నం ఎక్స్ ప్రెస్ రైలు ఆపడం వలన రెండు నియోజకవర్గాల ప్రజలకు విద్యార్థులకు వ్యాపారస్తులకు ఎంతో సౌలభ్యకరంగా ఉంటుందని వివరించి వినతి పత్రం అందజేశారు. ఎంపీ ప్రత్యేక చొరవ చూపి కేంద్రమంత్రికి సమస్యలను వివరించడంతో సానుకూలంగా స్పందించి రైల్వే కేంద్ర మంత్రి బుధవారం ముద్దనూరు రైల్వే స్టేషన్ లో ధర్మవరం మచిలీపట్నం ఎక్స్ ప్రెస్ రైలును ఆపాలని ఉత్తర్వులు జారీ చేసి మరి కొద్ది రోజులలో ఆపుతున్నట్లు తెలియజేశారు. నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ రామసుబ్బారెడ్డి, వైయస్ జగన్మోహన్ రెడ్డికి, ఎంపీ అవినాష్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యార్థులకు పాలు, పాల ఉత్పత్తులు ఆరోగ్యకరం

తంబళ్లపల్లె జనవరి 7 ప్రభాతవార్త ః

విద్యార్థులు ప్రతిరోజు పాలు తోబాటు పాల ఉత్పత్తులు తాగడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందగలరని శ్రీజ మరియు జైకా ప్రతినిధులు బాలకృష్ణ, చిట్టిబాబు, పిఐబి మనోజ్ కుమార్ సూచించారు. బుధవారం కస్తూరిబా బాలికల గురుకులంలో శ్రీజ, జై కా వారి సహకారంతో పాలు, పాల ఉత్పత్తులపై అవగాహన కార్యక్రమం జరిగింది.బాలికలకు ప్రతిరోజు పాలు తాగడం వల్ల ఒరిగే ప్రయోజనాలను విశదీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ శ్రీమతి,పీఈటి హంస వేణి, లక్ష్మీ దేవి, మరియు రాణి విద్యా ర్థులు శ్రీజ, జై కా ప్రతినిధులు పాల్గొన్నారు.

విశ్వప్రేమ వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 7 ప్రభాత వార్త

ప్రముఖ కవి జింకా సుబ్రహ్మణ్యం మంగళవారం రాత్రి నిరాశ్రయులైన పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. రామేశ్వరం, ప్రభుత్వ ఆసుపత్రి, శివాలయం,ఆర్టిసి బస్టాండ్ పరిసర ప్రాంతాల ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేయడమే కాకుండా బుధవారం విశ్వప్రేమ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సేవా సమితి ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి,ఆశ్రమం ప్రెసిడెంటు మార్తల రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పాస్ బుక్కులు రైతులు సద్వినియోగం చేసుకోండి

తంబళ్లపల్లె జనవరి 7 ప్రభాతవార్త ః

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన పట్టాదారు పాసుబుక్కులు పొంది తద్వారా అన్ని రకాల సౌకర్యాలు పొందాలని తాసిల్దార్ శ్రీనివాసులు సూచించారు. బుధవారం గుండ్లపల్లి సచివాలయంలో పట్టాదారు పాసుబుక్కులు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని గత రి సర్వేలో జరిగిన పొరపాట్లను రైతులు అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. నూతన పట్టాదారు పాస్ బుక్కులు ఎలాంటి సమస్యలు లేకుండా రూపొందించినట్లు తెలిపారు. అనంతరం తాసిల్దార్,అధికార పార్టీ నాయకులు రైతులకు పాసుబుక్కుల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ప్రభాకర్, టిడిపి నాయకులు కాలా నారాయణ, మీసాల భాస్కర్ నాయుడు, గంగిరెడ్డిపల్లి శంకర్ రెడ్డి, చంద్రనాయుడు, పెద్ద వీరభద్ర, మధు, వీఆర్ఏలు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

తప్పుల సవరణకు అవకాశం ఉంటుంది : ఆర్డీఓ

గాలివీడు, జనవరి 7(ప్రభాతవార్త):

రీసర్వే అనంతరం పంపిణీ చేస్తున్న నూతన రాజముద్ర పాసుపుస్తకాల్లో తప్పులు దొర్లివుంటే రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సరిదిద్దుకోవచ్చని ఆర్డీఓ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం మండలంలోని గుండ్లచెరువు గ్రామంలో పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమలంఓ ఆయన పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో మొత్తం 576 పాసుపుస్తకాలకు గాను 186 పాసుపుస్తకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక కారణాలతో దొర్లిన తప్పులను గుర్తించి వీఆర్ఓ ద్వారా తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదిస్తే సరిదిద్దుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భాగ్యలత, ఆర్ఐ భవానీశంకర్, రెవెన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక వేడుక ఇస్తిమా

రామసముద్రం జనవరి 7 ప్రభాతవార్త

ఆధ్యాత్మిక వేడుక అయిన ఇస్తిమా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మత పెద్దలు ఇచ్చే అమూల్యమైన వచనాలు స్వీకరించడం ప్రతి ముస్లిం కర్తవ్యమని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. మదనపల్లె నియోజకవర్గం రామసముద్రంలో బుధవారం, గురువారం ఇస్తిమా జరుగుతుంది. రామసముద్రం మత పెద్దలు, స్థానిక ముస్లింల ఆహ్వానం మేరకు నిసార్ అహ్మద్ ఇస్తిమా కార్యక్రమంలో పాల్గొన్నారు. నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ఇస్తిమా ముఖ్య ఉద్దేశం ఆధ్యాత్మిక చింతన పెంపొందించడం, పరోపకారం, ప్రపంచ మానవాళి సుఖ,సంతోషాలతో జీవనం సాగించాలని ప్రార్థన చేయడం అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మస్తాన్ సాబ్, జబీవుల్లా, సర్దార్, షంషీర్, బషీర్ వైస్ సర్పంచ్ టి.మస్తాన్, రియాజ్, సిరాజ్ బాషా, సయ్యద్ బాషా, జావేద్, చాంద్ బాషా, బాబా, బాబు, యూనస్, ఎన్. నవాజ్, ఇస్మాయిల్ భాయి, సాదిఖ్ భాయి, సాదిక్, జబీవుల్లా, యాసిన్, కరీమ్ పాల్గొన్నారు.

కమిషనర్ నిరక్ష్య వైఖరి మానుకోవాలి

సిద్ధవటం జనవరి 7 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార ఉద్యోగులు, మరియు జేఏసీ సభ్యుల పిలుపుమేరకు మండల కేంద్రమైన సిద్ధవటం వ్యవసాయ సహకార కోఆపరేటివ్ బ్యాంక్ ఎదుట తమ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు బుధవారం,3 వ రోజు మోకాళ్ళపై నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సీఈఓ సుకూర్ భాష మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ మా ఉద్యోగ సమస్యలపై నిరక్ష్యం వహిస్తూ కాలయాపన చేస్తున్నాడని పిఆర్సి బకాయిలు, దీర్ఘకాలం నుండి విధుల్లో పనిచేస్తున్న ఉద్యోగుల క్రమబద్ధీకరణ చెయ్యకుండా నిరక్ష్యం వహిస్తున్నారని జీవో నెంబర్ 31 కొనసాగించి మా సమస్యల పరిష్కారం చేయాలని లేనిపక్షంలో ఉద్యమాలు రెట్టింపు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో, అట్లూరు, సిద్ధవటం, చెర్లో పల్లె సొసైటీ ఉద్యోగులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించండి

రాయచోటి డిసెంబర్ 7 ప్రభాతవార్త

సహకార సంఘ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించండి అంటూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివరాల లోకి వెళ్తే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక పిలుపుమేరకు సహకార సంఘ ఉద్యోగులందరు రాయచోటిలోని డిసిసి మెయిన్ బ్రాంచ్ ముందు భాగంలో వారి డిమాండ్ కోరుతూ రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. వారి డిమాండ్స్ : జీవో నెంబర్ 36 వెంటనే అమలుపరిచి 2019 మరియు 2024 పెండింగ్లో ఉన్న వేతన సవరణలు చేయాలి అప్పటివరకు మద్యంతర మృతి ఇవ్వాలి అన్నారు. ఉద్యోగులకు చెల్లించే గ్రా ట్యూటీ, సీలింగ్ రెండు లక్షలు మాత్రమే చెల్లిస్తున్నారు. గ్రాట్యూటీ చట్టాన్ని అమలుపరిచి చట్టం ప్రకారం గ్రాట్యూటి చెల్లింపు చేయాలి, సహకార సంఘాలలో పనిచేసే ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు అమలు అయ్యే రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలి, ఉద్యోగులకు ఐదు లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య బీమాను కల్పించి సర్వీస్ లో మరణిస్తే ఆ కుటుంబం ఆధారం లేకుండా పోతున్నందున ప్రతి ఉద్యోగికి 20 లక్షలు ట్యూర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి కుటుంబాలకు భరోసా కల్పించాలి, 2019 తర్వాత సహకార సంఘాలలో చేరిన ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలి,ప్రస్తుతం పనిచేయుచున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్స్ క్లర్క్ లేదా కంప్యూటర్ ఆపరేటర్‌లను సీనియార్టీ ప్రాతిపాదికన జిల్లాలో ఖాళీగా ఉన్న సీఈఓ పదవులను వీరితో భర్తీ చేసుకోవాలి అని డిమాండ్ చేశారు.

ప్రతి వార్డులో టిడిపి అభ్యర్థి గెలుపొందాలి

ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె, జనవరి 7 ప్రభాతవార్త :

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మున్సిపాలిటిలో రాబోయే ఎన్నికల్లో ప్రతి వార్డులోనూ టిడిపి అభ్యర్థి గెలుపొంది ఛైర్మెన్ పదవిని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోవాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. బుధవారం పట్టణంలోని బెంగుళూరు బస్టాండు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వార్డు ఇన్‌చార్జ్‌లతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా

హెల్మెట్ లేకపోవడమే 70 శాతం మరణాలకు కారణం : ఎస్పీ

మదనపల్లెక్రైమ్, జనవరి 07 ప్రభాతవార్త.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడాన్ని ఒక భారంగా భావించకూడదని, అది మీ కుటుంబానికి ఇచ్చే భరోసా అని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. బుధవారం మదనపల్లె పట్టణంలోని మిషన్ కాంపౌండ్ వద్ద నిర్వహించిన 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. హెల్మెట్ ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఎస్పీ గారు స్వయంగా హెల్మెట్ ధరించి మిషన్ కాంపౌండ్ నుండి చౌడేశ్వరి సర్కిల్ వరకు బైక్ నడిపారు. పోలీస్ బాధ్యతలతో పాటు సామాజిక బాధ్యతను గుర్తు చేస్తూ ఆయన చేసిన ఈ ప్రయాణం స్థానిక ప్రజల్లో స్ఫూర్తిని నింపింది. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై కీలక విశ్లేషణ చేశారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను పరిశీలిస్తే, సుమారు 70 శాతం మరణాలు కేవలం హెల్మెట్ లేకపోవడం వల్లే సంభవిస్తున్నాయన్నారు. తలకు తగిలే చిన్న గాయం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుని, ఆ కుటుంబాన్ని రోడ్డున పడేస్తోందన్నారు. వాహనం నడిపేవారితో పాటు వెనుక కూర్చునే వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం వంటివి చట్టరీత్యా నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడటం ప్రాణాంతకమని గుర్తు చేశారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, అతివేగాన్ని నియంత్రించుకోవాలని సూచించారు. బైక్ ర్యాలీ మిషన్ కాంపౌండ్ నుంచి చిత్తూరు బస్టాండ్ టౌన్ బ్యాంకు సర్కిల్, బెంగళూరు బస్టాండ్, మల్లికార్జున సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, నీరు గట్టు వారి పల్లి, అన్నమయ్య సర్కిల్, రామారావు కాలనీ బైపాస్, అంబేద్కర్ సర్కిల్, సిటిఎం రోడ్ మీదుగా మిషన్ కాంపౌండ్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె డీఎస్పీ ఎస్. మహేంద్ర, ట్రాఫిక్ సీఐ గురునాథ్, సీఐలు మహమ్మద్ రఫి, రాజారెడ్డి, కళా వెంకటరమణ, ఇతర ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

గుణాత్మక విద్యకు ప్రతీకలైన కెఎస్ఆర్ఎం అధ్యాపకులు

కడప, జనవరి 7, ప్రభాతవార్త

గుణాత్మక విద్యకు కెఎస్ఆర్ఎం అధ్యాపకులు ప్రతీకాని, పరిశోధనలో బోధనలో ఉత్తమత ప్రదర్శించడం వలన అధ్యాపకులకు స్కైరో అవార్డ్స్ వరించాయి అని కెఎస్ఆర్ఎం కళాశాల అధినేత కందుల చంద్రఓబుల రెడ్డి అన్నారు. స్కైరో అవార్డ్స్ కి 2750 కంటే ఎక్కువ నామి నేషన్లు రాగా వాటిలో ఆన్‌లైన్ ఇంటర్వ్యూ మరియు వ్యక్తిగత ప్రశ్నాపత్రం ద్వారా మొత్తం 53 నామినేషన్లు ఎంపికయ్యాయి అని ఈ విధంగా ఎంపికైన ఈ 53 మంది సభ్యులకు స్కైరో సంస్థ అవార్డులు అందజేశారు. గత శనివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ నందు ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎంపికైన అధ్యాప కులకు వివిధ అవార్డ్స్ ప్రదానం చేశారు. ఈ అవార్డ్ లలో కేఎస్ఆర్ఎం కళాశాల అధ్యాపకులు 12 మంది పైగా అవార్డులు అందుకున్నారు. బుధవారం స్థానిక కేఎస్ఆ ర్ఎం కళాశాల నందు స్కైరో అవార్డు గ్రహీతల అధ్యాప కులకు కళాశాల యాజమా న్యం అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అవార్డ్స్ కు వివిధ విభాగాల నుండి అధ్యాపకులు తమ విద్యా సంస్థల నుండి ఎంపికైన నేపథ్యంలో కందుల విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ మరియు అధినేత కందుల చంద్ర ఓబుల రెడ్డి మాట్లా డుతూ విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయిని, పేపర్ పబ్లికేషన్ మరియు రీసెర్చ్ మెథడాలజీ , టైం మేనేజమెంట్ స్కిల్స్ మరియు అకాడెమీ ఎక్సలెన్స్ రీసెర్చ్ లు విద్యార్థులను మరింత ఉన్నతంగా తీర్చిది ద్దడంలో ఉపయోగ పడు తుందని , మా కళాశాల అభివృద్ధికి మరియు విద్యార్థులను ఉన్నతమైన విలువలతో కూడిన విద్యను పంచుతూ మరియు వారి జీవిత గమనానికి ఎంతగానో కృషి చేస్తున్న మా కళాశాల అధ్యాపకులకు అభినందనలు అని భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఎదిగి మరిన్ని అవార్డ్స్ పొందాలని వారిని అభినందించారు. అకాడెమీ ఎక్సలేన్స్ బెస్ట్ ఫ్యాకల్టీ డీన్ అవార్డ్ అరవ రాంప్రకాష్ రెడ్డి మరియు బెస్ట్ ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ అవార్డ్ లక్ష్మమయ్య ,బెస్ట్ ఇన్వేషన్ అండ్ ఎంటర్ప్రిని యర్ షిప్ ఎనేబులర్ అవార్డు డాక్టర్ ఏలీయా తగరం, ఈసీఈ విభాగంలో బెస్ట్ ఔట్ స్టాండింగ్ ప్రొఫెసర్ అవార్డ్ డాక్టర్ ఎస్ ఎల్ ప్రతాప్ రెడ్డి, బెస్ట్ ప్రొఫెసర్ అవార్డ్ డాక్టర్ భాస్కర్ రెడ్డి, బెస్ట్ అసోసియేట్ ప్రొఫెసర్ అవార్డ్ డాక్టర్ సి. వెంకట సుధాకర, బెస్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అవార్డ్స్ దివ్య లక్ష్మి, శిల్పలకు దక్కాయి. సీ ఎస్ ఈ విభాగంలో బెస్ట్ ప్రొఫెసర్ అవార్డు డాక్టర్ వి. లోకేశ్వరరెడ్డి, బెస్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అవార్డు డాక్టర్ ప్రియాంక అంకిరెడ్డి, హెచ్ఎన్ఎస్ విభాగంలో బెస్ట్ ప్రొఫెసర్ ఇన్ మ్యాథ్స్ అవార్డ్ డాక్టర్ వి. రామచంద్ర రెడ్డి, బెస్ట్ అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్ ఇంగ్లీష్ డాక్టర్ టి. రమేష్ బాబు తదితర అధ్యాపకులకు అవార్డులు దక్కాయి. సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టీ ఎన్ ప్రసాద్ మరియు వివిధ విభాగాధిపతులు మరియు అధ్యాపకులు అవార్డ్ గ్రహీత లను అభినందించారు.

ఉర్రూతలూగించిన సింగర్ మంగ్లీ, హీరో మోళి సంగీత విభావరి

విద్యార్థులతో కలిసి సింగర్ మంగ్లీ

లిటిల్ హార్ట్స్ హీరో మోళి విద్యార్థులతో కలిసి..

మాట్లాడుతున్న ప్రో ఛాన్సలర్ అభిషేక్ రెడ్డి

రాజంపేట, జనవరి 7, ప్రభాతవార్త

ఉర్రూతలూగించిన సింగర్ మంగ్లీ, హీరో మోళి సంగీత విభావరి అన్నమాచార్య విశ్వవిద్యాలయ మొదటి రోజు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వేడుకల తొలి రోజు విద్య, సృజనాత్మకత, కళా ప్రతిభ, సాంస్కృతిక ఉత్సాహం సమ్మిళితంగా మెరిపించాయి. ఉదయం విద్యార్థులు రూపొందించిన టెక్నికల్ మోడల్ ఎగ్జిబిషన్ మరియు ఆర్ట్స్ క్రాఫ్ట్స్ ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.ఈ ప్రదర్శనలను విశ్వవిద్యాలయ చాన్సలర్ డా. సీ. గంగిరెడ్డి మరియు వైస్‌చాన్సలర్ డా. ఇ. సాయి బాబా రెడ్డి ఘనంగా ప్రారంభించారు. అనంతరం ప్రతి స్టాల్ను సందర్శించి, విద్యార్థులతో మమేకమై వారి ప్రాజెక్టులు, నమూనాలు, సృజనాత్మక కృతుల గురించి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల ఆలోచనా శక్తి, సాంకేతిక నైపుణ్యం, సృజనాత్మకత అభినందనీయమని పేర్కొంటూ, భవిష్యత్తులో ఇలాంటి ఆవిష్కరణలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ప్రాజెక్టుల లక్ష్యాలు, వినియోగాలు మరియు ఆవిష్కరణల ప్రాధాన్యతను వివరించారు.వార్షికోత్సవ వేడుకల తొలి రోజు సాయంత్రం "మ్యూజికల్ నైట్" ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం విశ్వవిద్యాలయ గీతంతో ప్రారంభమై, అనంతరం విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా చాన్సలర్ డా. సీ. గంగిరెడ్డి మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ అభివృద్ధి ప్రయాణం, తన అనుభవాలు, అలాగే విద్యార్థుల పాత్రపై ప్రేరణాత్మకంగా మాట్లాడారు. విద్య అనేది కేవలం ఉద్యోగ సాధనానికి మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి మార్గమని పేర్కొన్నారు. క్రమశిక్షణ, బాధ్యత, స్పష్టమైన లక్ష్యాలు విద్యార్థులను విజయవంతులుగా తీర్చిదిద్దుతాయన్నారు. కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితుడిగా ప్రముఖ తెలుగు సినీ నటుడు మోళి తనుజ్ ప్రశాంత్ హాజరయ్యారు. వేదికపైకి వచ్చిన ఆయనను ప్రోచాన్సలర్ సీ. అభిషేక్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం మోళి విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడారు. కాలేజీ జీవితం అత్యంత విలువైన దశ అని, ఈ సమయంలో నేర్చుకునే విలువలు, అనుభవాలు భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయని తెలిపారు. కృషి, నమ్మకం, పట్టుదలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం సాంస్కృతిక పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మ్యూజికల్ నైట్ విద్యార్థులను ఉర్రూతలూగించింది. ప్రముఖ గాయని మంగ్లీ తన మధుర గానంతో విద్యార్థులను అలరించారు. ఆమె ఆలపించిన జానపద, ఆధునిక మరియు ఉత్సాహభరిత గీతాలు క్యాంపస్ అంతటా ఉల్లాసభరిత వాతావరణాన్ని సృష్టించాయి. ప్రతి గీతానికి విద్యార్థులు చప్పట్లతో ఉత్సాహంగా ప్రతిస్పందించారు. కార్యక్రమం ముగింపులో గాయని మంగ్లీ , నటుడు మోళి తనుజ్ ప్రశాంత్లకు చాన్సలర్ డా. సీ. గంగిరెడ్డి , ప్రోచాన్సలర్ సీ. అభిషేక్ రెడ్డి సత్కరించారు.

మోలిక సదుపాయాల కల్పనే ప్రాధాన్యత

నియోజక వర్గ ఇన్చార్జి బీటెక్ రవి

పులివెందుల, జనవరి 7, ప్రభాతవార్త :

ప్రతి గ్రామానికి మోలిక సదుపాయాలు కల్పించడమే కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తోందనీ పులివెందుల నియోజవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. బుధవారం తొండూరు మండల పరిధిలోని బలిజపల్లె గ్రామంలో అభివృ ద్ధి పనులకు బిటెక్ రవి శ్రీకారం చుట్టారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డును మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి లు ముఖ్య అతిథులుగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా బిటెక్ రవి , జోగి రెడ్డిలు మాట్లాడు తూ గత ప్రభుత్వ హయాంలో నిరక్ష్యాన్నికి గురైన గ్రామీణ మోలిక సదుపాయాలను, కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తోందని అన్నారు. ముఖ్యంగా పశుపో షకులకు, రైతులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో ఉపాధి హామీ నిధులను సద్వినియోగం చేస్తూ ఈ గోకులం షెడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, రానున్న రోజుల్లో పులివెందుల తాలూకాలోని ప్రతి గ్రామంలోనూ ఇలాంటి మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు.అనంతరం తొండూరు మండల ఇన్చార్జ్ శివ మోహన్ రెడ్డి మాట్లాడు తూ మండల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, గ్రామాల్లో ఉన్న సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ఇంచార్జి బిటెక్ రవి సహకారంతో తొండూరు మండలాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం తొండూరు మండల నాయకులు ఇన్చార్జి బీటెక్ రవి, హెచ్ ఎల్ సి చైర్మన్ మా రెడ్డి జోగిరెడ్డిలను శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో తొండూరు మండల ఉపాధి హామీ అధికారులు, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు కోళ్ల పంపిణీ

సుండుపల్లి, జనవరి 07,ప్రభాతవార్త :

మండల మహిళా సమైక్య డిఆర్‌డిఏ వెలుగు ఆఫీస్ నందు డ్వాక్రా మహిళలకు కోళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు కోళ్లను పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ రవి కుమార్ మాజీ మండల అధ్యక్షులు శివకుమార్ నాయుడు, మండల టిడిపి నాయకులు చంద్రశేఖర్ రాజు, పాపరాజు, సదాశివరాజు, సిద్దయ్య, ప్రతాపరెడ్డి, జనసేన నాయకులు వీర మహిళ రెడ్డి రాణి, శ్రీనివాసులు, ఏపిఎం శ్రీనివాసులు,ఎల్ సి ఆనంద్ బాబు, సీసీలు,ఎం ఏ ఎస్ డబ్ల్యూ లు, పిఓవైలు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ తోపుడు బండ్లు మంజూరు

సదుం జనవరి 7ప్రభాతవార్త

సదుం మండలములోని పది గ్రామ పంచాయతీలకు స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద 10 చెత్త తోపుడు బండ్లు మంజూరు అయినట్లు ఎంపీడీవో రాధా రాణి తెలిపారు. వీటిని ఇంటింటికి చెత్త సేకరించుటకు ఉపయోగించనున్నట్లు ఆమె చెప్పారు. అమ్మగారిపల్లె, బూరగ మంద ,మరవపల్లె, చెరుకు వారి పల్లి, జోగి వారిపల్లి, నడిగడ్డ, ఎర్రతివారిపల్లె, తాటికుంటపాలెం, 79 ఏ చింతమకులపల్లె, పాలమంద పంచాయతీ కార్యదర్శులకు గురువారం వీటిని అందజేస్తామని డిప్యూటీ ఎంపీడీవో నాగరాజ తెలియజేసారు.

ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులతో వాక్‌థాన్

ప్రొద్దుటూరు, జనవరి 7 ప్రభాతవార్త

37వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా మంగళవారం ప్రొద్దుటూరులో ఆర్డీవో, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులతో వాక్‌థాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాజీవ్ సర్కిల్ నుండి శివాలయం సర్కిల్ వరకు ర్యాలీగా నడిచి, అనంతరం రాజీవ్ సర్కిల్ వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మనీషా మాట్లాడుతూ రహదారి భద్రతపై విద్యార్థులకు పలు సూచనలు అందించి, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. అలాగే ప్రొద్దుటూరు డీఎస్పీ భావన రోడ్ భద్రత ప్రాముఖ్యతపై మాట్లాడి, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు నారాయణ నాయక్, హేమకుమార్, రవీంద్ర నాయక్, ఏఎంవీఐ శ్రీనివాసుల రెడ్డి, వన్‌టౌన్ సీఐ శ్రీరామ్, టూటౌన్ సీఐ వంశీధర్, ట్రాఫిక్ సీఐ రాజగోపాల్, అర్బన్ సీఐ రామంజనేయులు, త్రీటౌన్ ఎస్ఐ హనుమంత్, తాలూకా ఎస్ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీఐ యుగంధర్

పీలేరు, జనవరి 7 ప్రభాతవార్త:

ఆటో డ్రైవర్లు రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని సీఐ యుగంధర్ అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆటోలు కూడా ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదన్నారు. పట్టణంలో ఎక్కడపడితే అక్కడ ఆటోలు నిలపరాదని తెలిపారు. ఆటో స్టాండుల్లో మాత్రమే ఆటోలు ఉంచుకోవాలన్నారు. ప్రయాణీకుల పట్ల ఆటో డ్రైవర్లు మర్యాదపూర్వకంగా మసులుకోవాలని తెలిపారు. ఎవరైనా అపరచిత వ్యక్తులు అనుమానాస్పదంగా ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలన్నారు. లైసెన్స్, యూనిఫాం విధిగా కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో వైద్య శిబిరం

పులివెందుల, జనవరి 7 ప్రభాతవార్త :

పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలకు చెందిన నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు "జాతీయ సేవా పథకం" లో భాగంగా ఏడు రోజుల పాటు అనగా 02 జనవరి నుండి 08 జనవరి వరకు లింగాల మండలం పెద్దకుడాల గ్రామంలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. బుధవారం అరవ రోజు గ్రామంలో "వైద్య శిబిరం" నిర్వహించారు. అనంతరం "వ్యవసాయ అధికారులు తో రైతుల సంభాషణ కార్యక్రమం" నిర్వహించారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి లింగాల వైద్య అధికారి డాక్టర్. ప్రసన్న కుమార్ రెడ్డి, సి.హెచ్.ఓ రంగనాథ్, పి.హెచ్.ఎన్ కుసుమ్ కుమారి విచ్చేసారు. ఈ సందర్భంగా సుమారు 50 గ్రామస్థులకు పరీక్షలు చేసారు, ఆరోగ్యపరంగా తీసుకోవలసిన జాగ్రత్తలు గ్రామస్తులకు చెప్పారు. అనంతరం ఖివ్యవసాయ అధికారులు తో రైతుల సంభాషణ కార్యక్రమంఖి సందర్భంగా పంటలో తెగులు, చీడ పురుగుల నివారణ, సేంద్రీయ వ్యవసాయంలో మెళకువలు వ్యవసాయ అధికారులు రైతులకు చెప్పారు. కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి ఇంజినీర్ నజ్మా సేంద్రీయ వ్యవసాయం గురించి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులైన గ్రామస్థులు, కళాశాల జాతియ సేవా పథకము కార్యక్రమ అధికారి ఇంజినీర్ నజ్మా, అధ్యాపకులు డాక్టర్ శ్రీకాంత్, ఎన్. వి. సుబ్బారెడ్డి, కె. సుబ్బారెడ్డి,పీడి డాక్టర్ రాజశేఖర్, నాల్గొవ సంవత్సర ఎన్. ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యం చేరండి

కడప క్రైం, జనవరి 7, ప్రభాతవార్త:

హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు సురక్షితమని, ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని జిల్లాలోని పోలీసు అధికారులు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా జిల్లాలో బుధవారం పోలీసు అధికారులు, సిబ్బంది రోడ్డు భద్రతా నబంధనల ప్రాధాన్యత వివరిస్తూ కళాశాల విద్యార్థుల భాగస్వామ్యంతో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతుండడం మనం చూస్తున్నామన్నారు. ఈవిచార ఘటనల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుంచి రక్షణ పొందవచ్చని సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుంచి తమను తాము కాపాడుకోవాలని తెలిపారు. దీంతో పాటు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, హెల్మెట్ ధరించడం ద్వారా మీ భద్రత మరియు మీ కుటుంబం యొక్క ఆనందం గురించి ఆలోచించాలని పోలీసు అధికారులు సూచించారు.

నేడు రేపు యూరియా పంపిణీ

సదం జనవరి 7 ప్రభాతవార్త

మండలంలోని రైతులకు గురు, శుక్రవారాల్లో యూరియా పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి జ్యోతి తెలిపారు. ఈనెల 8న ఎర్రాతివారి పల్లె , తిమ్మానాయనపల్లి,నడిగడ్డ, పంచాయతీలలోనూ, 9వ తేదీన అమ్మగారిపల్లి, పాలమంద పంచాయతీలోనూ అందజేస్తామని చెప్పారు. రైతులకు కావాల్సిన యూరియా అందుబాటులో ఉందని ఆధార్ కార్డు, పాస్ పుస్తకాలు తీసుకొని వచ్చి తీసుకుని వెళ్లాలని ఆమె చెప్పారు.

పచ్చని సంసారంలో భర్తను భార్య బొంగరంలా తిప్పకూడదు

(సుప్రీం కోర్టు తీర్పు)

బద్వేలు లీగల్, జనవరి 07 ప్రభాతవార్త:

ఒక భార్య తన భర్తను బొంగరంలా (లాటూ) తిప్పకూడదని సుప్రీం కోర్టు పేర్కొంటూ తమ అహంకారాలను ప్రక్కన పెట్టి బిడ్డల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని ధర్మాసనం ఓ దంపతులకు సూచిస్తూ భార్య చేసిన పలు ప్రతిపాదనలను అంగీకరించడానికి మహిళ నిరాకరించడం మరియు బిడ్డలను కలుసుకోకపోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేయడాన్ని చూసి న్యాయమూర్తులు బి.వి.నాగరత్న మరియు ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. వివరాలలోకి వెళితే... భర్త ఢిల్లీలోని రైల్వేలో పని చేస్తోంది. భార్య పాట్నాలో తన తల్లిదండ్రులతో మరియు బిడ్డతో కలిసి ఆర్‌బిఐలో ఉద్యోగం చేస్తుండగా అత్తమామలు తనపై కేసు పెట్టడంతో వారి ఇంట్లో ఉండడం సాధ్యం కాదని భర్త కోర్టుకు తెలిపాడు. తాను పాట్నాలో వేరే ఇల్లు తీసుకుని వారాంతాలలో బిడ్డను కలుసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు కోర్టుకు తెలుపగా ఈ ప్రతిపాదన సహేతుకమైనదని చెప్పిన ధర్మాసనం దానిని అంగీకరించాలంటూ ఆమెకు నచ్చచెప్పాలని భార్య కౌన్సిల్‌ను కోరింది. కానీ ఆమె నిరాకరించగా అత్తమామలతో ఉన్న విభేదాల కారణంగా తన భర్త వుండే ఢిల్లీకి రావడానికి ఆమెకు అభ్యంతరాలు ఉన్నాయని కూడా కోర్టుకు తెలియజేశారు. దాంతో భర్త పాట్నాలో వారం రోజులు బిడ్డను కలుసుకోవడానికి ఏర్పాట్లు చేయాలని లేదా భార్య ఢిల్లీకి రావడానికి వీలుగా తన తల్లిదండ్రులను ఓ హోటల్ లేదా గెస్ట్ హౌస్‌కు మార్చాలని న్యాయ స్థానం సూచించింది. "అత్తమామల గతి చూడండి, కోడలు వారితో కలిసి ఉండలేకపోవడం వల్ల వారి ఇంటి నుండి బయటకు వెళ్ళాల్సి వస్తుంది." అని ధర్మాసనం వక్కాణించింది. "భార్య భర్తను 'బొంగరం'లాగా తిప్పకూడదని ఒక సామెత ఉంది అని కూడా ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ దంపతులను మధ్యవర్తిత్వం కోసం వెళ్ళాలని ధర్మాసనం ఆదేశించింది.

రీ సర్వే చేసిన గ్రామాలలోని రైతులకు

రాజముద్ర పట్టాదారు పాసుపుస్తకాలు

పాస్ పుస్తకాలు అందజేస్తున్న ఆర్డీవో శ్రీనివాసులు

లక్కిరెడ్డిపల్లి జనవరి 7 ప్రభాతవార్త

రీ సర్వే జరిగిన గ్రామాల్లోని ప్రతి రైతుకు రాజగుదల కలిగిన పట్టాదారు పాసుబుక్కు పొందాలని ఆర్డిఓ శ్రీనివాసులు పేర్కొన్నారు బుధవారం అనంతపురం పట్లదారిపాస పుస్తకాలు ఆయన పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన తప్పులు సర్దుకొని ఎలాంటి తప్పులు లేకుండా రాజభద్ర కలిగిన పుస్తకాన్ని ప్రభుత్వం అందిస్తోందని ప్రతి ఒక్కరూ పట్టాదారు పాసుపుస్తకం పొందాలన్నారు అంతే గత బ్రిటిష్ ప్రభుత్వంలో జరిగిన సర్వే ప్రకారము మళ్లీ రీసర్వే జరిపి ఎలాంటి ఆవుకుతోకలు లేకుండా కోనీనా విక్రయించిన సరైన మూలలు హద్దులు సక్రమంగా ఉంటాయని ఆయన అన్నారు రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వం శాశ్వతంగా రాజముద్ర కలిగిన పట్టాదారు పుస్తకాలను అందజేసింది అన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ క్రాంతి కుమార్ సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి ఆర్ఐ రాజేష్ రైతులు పాల్గొన్నారు.

పట్టణమంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు

మున్సిపల్ కమీషనర్ ప్రమీల